విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 05, జనవరి 2023

అంతర్గత పంటలతో అధిక లాభాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆరుగాలం కష్టించి. శ్రమించే రైతులు ఏదోక రూపంలో నష్టపోతుంటారు. కానీ కొందరు రైతులు వినూత్న రీతిలో పంటల సాగు చేస్తూ, లాభాల బాట పడుతుంటారు. మండలంలోని శెట్టివీడు గ్రామానికి చెందిన విశ్రాంత సీఆర్పీఎఫ్ జవాను కొండా రెడ్డి అంతర పంటల సాగుతో అధిక లాభాలు ఆర్జిస్తున్నారు. తన సొంత పొలం 3.5 ఎకరాల్లో గత మూడేళ్ళ క్రితం 400 చీనీ మొక్కలు నాటారు. మొక్కకు రూ.150 చొప్పున ఖర్చు చేశారు. ఎరువులు, సస్యరక్షణ చర్యలకుగాను ఏటా రూ.1.50 లక్షలు ఖర్చు చేస్తున్నారు. పొలమంతా ఖాళీగా ఉంచడం ఇష్టం లేని కొండారెడ్డి అంతర పంటలపై అవగాహన పెంచుకుని సాగు చేపట్టారు. చీనీలో ఏటా మిరప, పసుపు, మినుము, నువ్వుల పంటలను పండిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ప్రధాన పంటకు ఎరువులు, క్రిమిసంహారక మందులను అంతర పంటలకు వాడే సమయంలోనే వాడుతుండటంతో అది కూడా కలిసొస్తోంది. 3 ఎకరాల్లో మిరప సాగు చేసేందుకు ఎకరానికి రూ. లక్ష మేర ఖర్చు చేస్తే ఎకరానికి 150 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చింది. ఎకరానికి రూ.50 వేల చొప్పున మూడెకరాలకు రూ.1.50 లక్షలు లాభం గడించారు. ఎకరాల్లో పసుపు సాగు చేశారు. ఎకరానికి రూ.80 వేల ఖర్చు చేస్తే 25 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చింది. మూడెకరాలకు 75 క్వింటాళ్లకుగాను రూ.1.50 లక్షల ఆదాయం వచ్చింది. మినుము, నువ్వుల పంటల సాగుతో ఎకరానికి రూ.30 వేలు ఖర్చు చేస్తే 3 ఎకరాలకు పెట్టుబడి పోనూ రూ.30 వేలు లాభం గడించారు. నువ్వుల సాగులో రూ. 20 వేలు లాభం గడించారు. మొత్తం అంత పంటల ద్వారా ఏటా రూ.4 లక్షల మేర లాభాలు సాధిస్తున్నారు.

రైతులకు భూపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో వైయస్సార్ జగన్ అన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని నంద్యాల మండలం బిల్లెలాపురం గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ భాషా చేతుల మీదుగా 208 మంది రైతులకు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ నంద్యాల మండలం బిల్లాలపురం గ్రామంలో ఇప్పటివరకు 4 కోట్ల వరకు సంక్షేమ, అభివృద్ధి పనులను చేయడం జరిగిందని, నేడు గ్రామంలో వైయస్ఆర్ జగనన్న శాశ్వత హక్కు, భూ రక్ష పథకం ద్వారా 208 మందికి పత్రాలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, బ్రిటిష్ కాలం నుండి సర్వే చేయలేదని మళ్ళీ వైయస్ఆర్ ప్రభుతం వచ్చిన తరువాత రైతుల కోసం భూ సర్వే చేసి వారికి పత్రాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, ఎమ్మార్వో శ్రీనివాసులు నంద్యాల మండల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం, గ్రామ సర్పంచ్ సంకల రమణమ్మ, ఎంపిటిసి రామలక్ష్మమ్మ, గ్రామ వైసీపీ నాయకులు సంకల సుబ్బయ్య, రామకృష్ణరెడ్డి, సంకల శ్రీరాములు, భూమా రామకృష్ణరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల సాయిబాబానగర్ జంక్షన్ నందు ర్యాలీలు, సభలు, ఇతరత్రా రోడ్లపై జరుగు కార్యక్రమాలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం హెూంశాఖ ద్వారా విడుదల చేసిన జీవో నెంబర్ 1861 పోలీస్ యాక్ట్ కాపీలను సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, అధ్యక్షులు రఘురాంమూర్తి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, మధ్యాహ్న భోజనం పథకం రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చెన్నయ్య, అబ్బాస్ హాజరయ్యారు.

విశాలాంధ్ర -బనగానపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు, రాస్తారోకోలు పై తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి ఏపీ జిఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాలింగిరి రాముడు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలకే పోరాడ కూడ దు,ధర్నాలు చేయకూడదు,ఊరేగింపులు చేయకూడదు అంటే ప్రజా సమస్యలు ప్రభుత్వాధికారులకు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కడపలో పోలీస్ స్టేషన్లో ఎదుట మరియు సుదీర్ఘంగా పాద యాత్ర చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జీవోకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త ప్రజా ఉద్యమాలు వెల్లువెత్తక ముందే ప్రభుత్వం జీవో ను వెనక్కి తీసుకోవాలిఅని డిమాండ్ చేశారు.

నిజాలు నిర్భయంగా రాసే పత్రికా విశాలాంధ్ర

విశాలాంధ్ర - మిడుతూరు : సమాజంలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి

నిజాలనునిర్భయంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లే ఏకైక జాతీయ పత్రిక విశాలాంధ్ర అని తహశీల్దార్ సిరాజుద్దీన్ తెలిపారు.బుధవారం మండల కేంద్రమైన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్లను తహశీల్దార్ సిరాజుద్దీన్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ వాటి పరిష్కారానికి దోహదపడే ఏకైక జాతీయ పత్రిక విశాలాంధ్ర అన్నారు .అంతేగాక భారతదేశానికి స్వాతంత్ర ఉద్యమంలో విశాలాంధ్ర పత్రిక కీలక పాత్ర పోషించింది అన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం సమస్యలపై పోరాడే పత్రిక విశాలాంధ్రనేని ఆయన అన్నారు.2023 నూతన సంవత్సరంలో విశాలాంధ్ర జాతీయ దినపత్రికను గ్రామీణ,పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు మరింత ముందు తీసుకెళ్లేందుకు పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఉప తహశీల్దార్ రవణమ్మ, నాగ లూటి వీఆర్వో రవీంద్ర, పాత్రికేయులు నల్లమల స్వాములు, శేషు, పాల్గొన్నారు.

అటవీ సంపదను కాపాడుదాం

విశాలాంధ్ర-చాగలమర్రి : నల్లమల అడవి సంపదను కాపాడుటలో ప్రజలు భాగస్వాములు కావాలని రుద్రవరం రేంజర్ శ్రీపతి నాయుడు పిలుపునిచ్చారు. చాగలమరిలో ప్రసాద్ అనే వ్యక్తి టేకు టింబర్ డిపో ఏర్పాటు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ అటవీ సంపద కాపాడుట ఒక అటవీశాఖ తోనే సాధ్యం కాదని ప్రజలు సహకరించాలని అన్నారు. నల్లమల అడవిలో చెట్లను నరికిన,అటవీ జంతువులను వేటాడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అటవీ సంపద సంరక్షణలో నల్లమల అడవికి అనుకొని ఉన్న గ్రామాల ప్రజలు సహకరించా లన్నారు. అనుమతి లేనిది అడవిలోనికి వెళ్లరాదన్నారు. అటవీ సిబ్బంది కూడా విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఫారెస్టర్ కిషోర్ కుమార్, యఫ్ బి ఓ లు మదన్ గోపాల్, సుభాష్, నగేష్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-డోన్ : పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేస్తున్న నిత్యాన్నదానానికి వైసీపీ నేత పోస్ట్ ప్రసాద్ నేత రెండు లక్షల రూపాయలను విరాళం అందించారు.పట్టణంలోని పోస్టు లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు పోస్టు ప్రసాద్ వారి ధర్మపత్ని చైతన్య దంపతులు స్థానిక తత్వమసి అయ్యప్ప స్వామి ఆలయంలో చేపట్టతున్న నిత్య అన్నదానం పథకానికి మంగళవారం రూ.20,2232/-విరాళంగా అందచేశారు. దీంతో ఆలయ కమిటీ పోస్ట్ ప్రసాద్ దంపతులను సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఎల్కురి సుబ్రమణ్యం,బివి.చలం,ప్రకాష్ యాదవ్,అర్జున్,సీసం గుంతల వెంక టేష్,కె.వి.ఆర్ శంకర్ ,ప్రజావైద్యశాల మల్లికార్జున,ప్రకాష్,సతీష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి మృతి

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని పెద్ద కొమ్ములూరు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సిబ్బందితో కలిసి కార్యదర్శి స్వగ్రామమైన పసురపాడు గ్రామానికి వెళ్లి వెంకటయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తమై తక్షణ సాయం కింద 20వేల రూపాయలను వెంకటయ్య సతీమణి అయిన ఇందిరమ్మకు అందజేశారు. ఈయన వెంట పర్యవేక్షణ అధికారి వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ ఇద్రుష్ బాషా, పలువురు పంచాయతీ కార్యదర్శులు , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

వయోజన విద్యా కేంద్రాల్లో స్వయం ఉపాధిపై శిక్షణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వయోజన విద్య కేంద్రాలలో విద్య ద్వారా స్త్రీలను జాగృతి పరుస్తూ స్వయం ఉపాధి నిమిత్తం ఫినాయిలు బ్లూ తయారు చేసే విధానము చేయడం, నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ఐటి కోఆర్డినేటర్ జోసెఫ్ కుమార్ వారందరికీ ఫినాయిల్ బ్లూ తయారు చేయు విధానం తెలియపరుస్తూ నేర్పించడం జరిగింది. సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మండలంలోనీ వదకండ్ల గ్రామంలో ఉన్నవిద్య సెంటర్లను విజిట్ చేసి విద్య నేర్చుకోవడం ద్వారా ఉపయోగాలను తెలియచేస్తూ వారిని జాగ్రత్త పరుస్తూ స్వయం ఉపాధి నిమిత్తమైనటువంటి ఫినాయిల్ బ్లూను వాటిని తయారు చేయడం నేర్పించడం జరిగింది.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ద్వేయం

విశాలాంధ్ర - బనగానపల్లి : అభివృద్ధి సంక్షేమం అన్నది రెండు రెండు నేత్రాల లాంటివని ఎంపీడీవో ఏ శివరామయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ క్రింది స్థాయి సిబ్బంది క్రమశిక్షణగా బాధ్యతగా సమిష్టిగా పనిచేయడంతోనే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సత్వరమే ప్రజల వద్దకు చేర్చడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.అలాగే మండల అభివృద్ధికి కూడా స్థానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కాలానుగుణంగా టెక్నాలజీని వాడుతూ ఇటు సంక్షేమం అటు అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - నంద్యాల : గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని, గ్రామీణ వైద్యులకు ప్రాథమిక వైద్యంపై ప్రతినెల శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆర్ఎంపీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షుడు తెలకపల్లి రాధాకృష్ణ కోరారు.ఆర్ఎంపీడబ్ల్యూఏ నంద్యాల డివిజన్ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, సెక్రెటరీ యాకుబ్ ల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికిష్ణలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు రమేష్,బాలుడు,నాగరాజు, నయీమ్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ సొమ్ము స్వాహా

విశాలాంధ్ర-నందికొట్కూరు: రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆహార భద్రతకై ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి నాణ్యమైన భోజనం అందించేందుకు హాస్టల్లో అధికారులను, సిబ్బందిని నియమించిన ప్పటికీ హాస్టల్లో భోజనం నిర్వహణ,ఫ్లోరైడ్ రైతు నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ మురాయించిన మరమ్మత్తులు బయోమెట్రిక్ నిర్వహణ గాడి తప్పింది. **అందుకు నిదర్శనం :** నందికొట్కూర్ మండల పరిధిలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం లో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఆర్థిక స్తోమతలేక హాస్టల్లో చేరితే విద్యార్థుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తూ దుప్పట్లు,పెట్టెలు సబ్బు,పేస్టు,నూనె నోట్బుక్ లు పెన్నులు తదితర వస్తువులు విద్యార్థులకు అందించకపోవడంతో విద్యను అభ్యసించేందుకు తీవ్ర ఆవేదన చెందుతునారు.బాలుర వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండకుండా పర్యవేక్షణ విస్మరణతో విద్యార్థుల సంక్షేమం అగమ గోచిరంగ మారింది. ప్రభుత్వ సంక్షేమహాస్టలకు బడ్జెట్-సాలక పొదుపుగా వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టల్ పర్యవేక్షణ వ్యవస్థ సిబ్బంది లోపంతో విద్యార్థుల సంక్షేమం కరువైంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో 11 మంది ఉన్న విద్యార్థులను ఇష్టారాజ్యంగా బయోమెట్రిక్ అంటూ బయోమెట్రిక్ సాంకేతిక లోపం పేరుతో స్థానిక విద్యార్థులతో తప్పుడు హాజరు చూపిస్తూ, ప్రభుత్వ సొమ్ముకు గండి కొట్టి స్థానిక వార్డెన్ స్వాహా చేస్తున్నారు. హాస్టల్ పై ఏసీబీ దాడులు నిర్వహించాలనీ ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు.వారంలో రెండుపర్యాయాలు చికెను, రోజువారి గుడ్డు,అరటి పండ్లు లేకుండా అన్నం పులుసు,చారు పెట్టి కాలాన్ని వెల్లబుచ్చుతున్నారు. ఆర్థిక స్తోమత ను అండగా చూసుకొని సంక్షేమ అధికారులు ఆగడాలు అధికమవుతున్నాయని తోటి అధికారులు చర్చించుకుంటున్నారు.హాస్టల్ ఆవరణం చెత్తాచెదారం నూతన బాత్రూంలు ఏర్పాటు అయినప్పటికీ ప్రారం భోత్సవానికి నోచుకోక ఆరు బయట మూత్రమల,విసర్జనకు సాధారణ మైపోయింది. కాబట్టి కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే హాస్టల్లో పై తనిఖీ నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రుల విన్నపం.

బాబు పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య

విశాలాంధ్ర-డోన్ : తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడానికి తీవ్రంగా ఖండిస్తూనని ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాలను,ద్రోహాలను జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోలు, బహిరంగ సభలలో బయట పెడతాడనే భయంతో జగన్ రెడ్డి కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటనకు పోలీసులు అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు ఆంక్షలతో అనుమతి లేదంటూ అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని అరాచకాలు పాల్పడిన వైసిపి ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత తగ్గిందని అన్నారు. కేవలం జగన్ రెడ్డి మోసాలు,డొల్లతనాన్ని జీఓ01తో కప్పిపుచ్చుతున్నాడుని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూస్తున్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు నిరసన తెలియచేసే హక్కు లేదా అని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారని అన్నారు.

ప్రకృతి వ్యవసాయం పై రైతులతో చర్చావేదిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులతో చర్చ కార్యక్రమాన్ని సీనియర్ శాస్త్రవేత్త నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు వివరించారు. ముందుగా నరేంద్ర రెడ్డి ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత గురించి వివరించారు. మన ఇంటికి సరిపడైన ప్రకృతి సేద్యంతో పండించాలని సూచించారు. సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి మాట్లాడుతూ నేల యొక్క సారత్వాన్ని కొనసాగించాలంటే ప్రకృతి వ్యవసాయం ముఖ్యమన్నారు. శాస్త్రవేత్తలు రమణయ్య, బాలరాజు, ఆదినారాయణ లు మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని తద్వారా సేంద్రియ కర్బనాన్ని పెంచగలమన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో సూక్ష్మజీవులు ఆవశ్యకతను వాటి వృద్ధికి చేయవలసిన పద్ధతులను వివరించారు. అలాగే పంటల మార్పిడి పై వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రవి గౌడ్, టెక్నికల్ ఏవో నాగేంద్రప్రసాద్, ఎంఏఓ కృష్ణ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటక, సాహితీ ఉత్సవాలు

విశాలాంధ్ర - నంద్యాల : అజో విభో కందాళం (అప్ప జోస్యుల, విష్ణభోట్ల, కందాళం) ఫౌండేషన్, నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ సంయుక్త నిర్వహణలో 30వ వార్షిక తెలుగు రాష్ట్రాల నాటక, సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు జనవరి 5,6,7,8 తేదీలలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నారు.బుధవారం టౌన్ హాల్లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో అజో విభో కందలం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పాజోస్యుల సత్యనారాయణ, నిర్వాహక కమిటీ గౌరవ చైర్మన్, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నిర్వాహక చైర్మన్, కళారాధన ప్రధాన కార్యదర్శి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ , నిర్వాహక కమిటీ కన్వీనర్ డి.ఎస్.ఎన్ మూర్తి పాత్రికేయులతో మాట్లాడారు. సామాజిక జీవితానికి అద్దం పట్టే నాటికల ప్రదర్శనలను సాయంత్రం 6 గంటల నుండి రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేక నాటికలు చూసి ప్రత్యేక పరిశీలనలో ఎంపిక చేసిన అత్యంత ఆసక్తికరమైన ఏడు సాంఘిక నాటికలు ప్రదర్శిస్తారు. 5వ తేదీ విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారి "మినిస్టరోత్తండు", గంగోత్రి, గుంటూరు జిల్లా వారి "తెల్ల కలువ నల్ల కోయిల", హర్ష క్రియేషన్స్, విజయవాడ వారి"స్వర్ణ కమలాలు, ఆరవ తేదీ శార్వాణి సాంస్కృతిక సంస్థ, శ్రీకాకుళం జిల్లా వారి "కొత్త పరిమళం," అభినయ ఆర్ట్స్, గుంటూరు వారి "అగ్ని సంస్కారం", ఏడవ తేదీ అద్దేపల్లి -ఆరాధ్యుల ఆర్ట్స్, తెనాలి వారి" థాంక్స్ ఫర్ ద పి.ఎం.", శ్రీ సాయి ఆర్ట్స్, గుంటూరు వారి "ప్రేమతో నాన్న" నాటికలు ప్రదర్శిస్తారు. సాహితీ, కళా అభిమానులు నాటక ప్రదర్శనలను తిలకించి, సాహితీ సమాలోచన సదస్సులలో పాల్గొని ఈ ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో నిర్వాహక కమిటీ సభ్యులు ఎస్ఆర్ఎస్ ప్రసాద్, పసుపులేటి జనార్ధన్, శేషఫణి, శివరామిరెడ్డి కొప్పుల ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలకు పింఛన్తోనే ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పేద ప్రజలకు పింఛన్ ఇవ్వడంతోనే ఆర్థిక భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బారెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్రా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాదం మరియమ్మ, కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, యాదవాడ నరసింహారెడ్డి, ఆళ్లగడ్డ వైస్ ఎంపిపి నాసారీ ప్రసాద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : పేదల సంక్షేమం అభివృద్ధికి పాటుపడుతున్న వైకాపా ప్రభుత్వానికి అండగా ఉండాలని బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏపీవైపు దేశం యావత్తు చూస్తున్నదని తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ సాయి ఆడిటోరియం నందు ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న పెన్షన్ కానుక వారోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎస్ వెంకట కృష్ణారెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, ఎస్ రామ్ రెడ్డి ,రామసుబ్బయ్య, సర్పంచులు ఎస్వి నారాయణరెడ్డి ,గురువిరెడ్డి, ఈశ్వరయ్య,కంబగిరి స్వామి, రామాంజనేయులు, శివరామిరెడ్డి, రాజారెడ్డి ,ఎస్ లక్ష్మీదేవి, ఎంపీడీవో సుబ్బరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఉయ్యాలవాద: వైయస్సార్ పింఛన్ కానుక వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు బుధవారం మండలంలోని పెద్దయమ్మనూరు గ్రామంలో లబ్ధిదారులకు జడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్య లక్ష్మీదేవి పింఛన్ సొమ్మును అందజేశారు. నూతన సంవత్సర కానుక పెంచిన పింఛన్ సొమ్ము రూ.2,750 లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ పొందాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరగవలసి వచ్చేదని,వైసీపీ ప్రభుత్వంలో ఏనాయకుడి సిఫారసు లేకుండానే సచివాలయంలో దరఖాస్తులు చేసుకునే అర్హులైన వారందరికీ పింఛన్ మంజూరు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి నూర్ భాషా,సచివాలయ కన్వీనర్ పాల్గొన్నారు.

తూతు మంత్రంగా ఉపాధి హామీ పనులు

విశాలాంధ్ర-నందికొట్కూరు : మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో చేపడుతున్నటువంటి ఉపాధి హామీ పనులు తూతూ మంత్రంగా నిర్వహించడం జరుగుతుంది. బుధవారం గ్రామంలో లింకు కాలువ చానల్ పనులు చేపట్టడం జరిగింది. అయితే ఉపాధి కూలీలు గడ్డపార లేకుండానే కేవలం కాలువకు అడ్డంగా ఉన్న గడ్డి మాత్రమే తొలగిస్తూ చేతులతో చిన్న చిన్న రాళ్ల తీసివేయడం జరుగుతుంది. గ్రామానికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా చెట్ల క్రింద అడుగు లోతు చుట్టూ తవ్వి నల్లమట్టి వేయించే పనులు చేపట్టడం జరిగిందని గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ విలేకరులకు తెలియజేయగా అయితే అక్కడ ఆ విధంగా కాకుండా కేవలం చెట్టు క్రింది భాగాన ఉపాధి కూలీలు గడ్డి మొక్కలు మాత్రమే తీసేసే పనులు చేస్తున్నారు. ఏది ఏమైనా క్రింది స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధి హామీ పథకం పనికి నీరు గార్చడం జరుగుతుంది. సోమవారం నుంచి బుధవారం వరకు కనీసం ఉపాధి పనులను పర్యవేక్షించేందుకు ఏపీవో కానీ టెక్నికల్ అసిస్టెంట్ కానీ వెళ్లిన దాఖలు లేవు. మ స్టఆర్ ను విలేకరులు పరిశీలించగా కనీసం అటెండెన్స్ కూడా వేయకపోవడం చాలా దారుణం. ఈ విధంగా అయితే భవిష్యత్తులో ఉపాధి హామీ పథకం నీరుగారైపోతుందని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక ఉపాధి సిబ్బందిపై చర్యలు తీసుకొని ఉపాధి హామీ పని నీ నీరుగార్చకుండా కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.

బదిలీలు సహజమే

విశాలాంధ్ర-అవుకు : ప్రతి ఉద్యోగికి తన ఉద్యోగ ప్రస్థానంలో బదిలీలు,పదవోన్నతులు సహజమేనని అవుకు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. ఐటిఐ కళాశాలలో ట్రైనింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పెనుగొండ సూరప్ప అసిస్టెంట్ డైరెక్టర్ గా పదవోన్నతి పొంది బదిలీ కావడం జరిగింది. బదిలీ అయిన సూరప్పకు ఐటిఐ కళాశాల సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటిఐ కళాశాల సిబ్బంది సునీత, ప్రసాద్, నాగేంద్ర ప్రసాద్, తిరుపతయ్య, అబ్బాస్ వలి, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్యాం కుమార్, తిమ్మరాజు, నరేంద్ర, సురేష్, అశోక్, రాము, సుప్రియ, శ్రీలక్ష్మి, బాలరాజు, మోహన్ బాబు, శ్రీనివాసులు, శివమ్మ, నాగమద్దమ్మ, విజయ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

విశాలాంధ్ర-మిడుతూరు : మండల పరిధిలోని సుంకేసుల గ్రామానికి చెందిన మనోహర్ (22) బుధవారం కూలీ పనికై వెళ్లి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి సుంకేసుల గ్రామానికి చెందిన మనోహర్ అనే యువకుడు రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. బుధవారం రోజువారి గానే ఓ రైతుకు కూలి పని చేసేందు కోసం వెళ్ళాడు. పక్క పొలం జేమ్స్ అనే రైతు పొలానికి జింకల బెడద నుండి పంటను కాపాడుకునేందుకు ఏర్పాటుచేసిన విద్యుత్ వైర్ తగిలి మనోహర్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు . విద్యుత్ షాకై గురైన సంఘటన గ్రామంలో దావణంలో వ్యాపించడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకోవడం జరిగింది. ఈ విషయాన్ని వెంటనే స్థానిక మిడుతూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ మారుతి శంకర్ తండ్రి ఫిర్యాదు మేరకు జేమ్స్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కొడుకు మృతితో తల్లిదండ్రుల రోధనలు పలువురిని కలిసి వేశాయి. ఆ గ్రామం అంతా విషాదఛాయలు అలుముకున్నాయి.

రజక వృత్తిదారుల సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పాములపాడు :ఈనెల 6వ తేదీన కర్నూలులో రజకుల సమస్యలు ప్రభుత్వ విధానాలు అనే అంశంపై జరిగే సదస్సును విజయవంతం చేయాలని రజక సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, శ్రీశైలం రజక సత్రం కోశాధికారి గోపాల్, మండల ఉపాధ్యక్షులురాజు, ప్రతినిధి లింగస్వామి, బిసి మండల అధ్యక్షుడు మురళీ మోహన్ బుధవారం పాములపాడు లో కరపత్రాలు విడుదల చేసి రజకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వీరస్వామి, తిమ్మయ్య, నాగన్న, లింగస్వామి, శివుడు, తిక్కస్వామి, సునీత, భారతి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బనగానపల్లె నియోజక వర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పీఆర్టీయు

కాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ రావు, బనగానపల్లె మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బాల మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి దస్తగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రామ పుల్లారెడ్డి,అవుకు మండల శాఖ అధ్యక్షుడు షాషావలి,ప్రధాన కార్యదర్శి రఫీ, పీఆర్టీయు నాయకులు ముకుంద రెడ్డి,హుసేన్ వలి, ఇమాంబాష,షరీఫ్,సురేష్, సుబ్రహ్మణ్యం,ప్రసాద రెడ్డి, ప్రసాదరావు,శ్రీనివాస రెడ్డి, వెంకట శివుడు, మహబూబ్ బాష, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వైయస్సార్ క్రాంతి పథకం ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీఎం శేఖర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 150 సంఘాలు ఏర్పాటు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాకరవాడ, సుద్దమల్ల గ్రామాల్లో రెండు సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సంఘంలో 10 నుండి 12 మంది పొదుపు మహిళ సభ్యులు కలిగి ఉంటారు, పొదుపు లాగానే ప్రతినెలా రూ.100లు ఆరు నెలల పాటు చెల్లిస్తే ఆ గ్రూపు సభ్యులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. వ్యవసాయ పరికరాలకు సంబంధించి కొనుగోలు చేసేందుకు ఒక్కొక్క గ్రూపుకు మొదటి విడతగా రూ 1 లక్ష నుండి రూ.3 లక్షల వరకు బ్యాంకు రుణ సహాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసీపీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని వైసిపి ప్రభుత్వం ఖూనీ చేస్తుందని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, దేవేంద్రప్ప,ఎల్ఎల్సి డిస్ట్రిబ్యూషన్ మాజీ చైర్మన్ రామస్వామిలు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో వారు ఆందోళన చేపట్టి

విలేకరులతో మాట్లాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలను,కార్మికులను, కర్షకులను ,పేద ,బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాం గాన్ని రూపొందించడం జరిగిందని వైసీపీ ప్రభుత్వం యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా నల్ల జీవోలు తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా నియంత వైఖరితో జగన్ పాలన సాగు తుందని ఇటువంటి ద్వంద్వ వైఖరి ఇకమీదట సాగనీయాబోమని విమర్శించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు చేస్తున్న అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందని టిడిపి అధికారంలోకి వస్తే వారి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో చెప్పలేనిదని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సార్వత్రిక ఎన్నికల కోసం ప్రజల ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని టిడిపి పార్టీకి పట్టం కడతారని భీమ వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని సలకలకొండ గ్రామంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాములు, బిసి సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోపాల్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఎస్టీయూ డైరీ, ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా విద్యాశాఖ అధికారి

కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యస్. గోకారి,టి.కే జనార్దన్ లు జిల్లా విద్యా శాఖ అధికారి డా.వి.రంగా రెడ్డిని కలసి పుష్ప గుచ్ఛం అందచేసి, 2023 నూతన సంవత్సర శభాకాంక్షలు తెలియజేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. 2023 సంవత్స రానికి సంభందించిన రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన డైరీ, క్యాలెండరు, స్టిక్కరులను జిల్లా విద్యాశాఖ అధికారి డా వి.రంగా రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ డైరీ,కాలమని ఎంతో ఆకర్షణీయంగా ఉందని, డైరీ,జి. ఓ ల పుస్తకం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలియజేశారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు అందరు కృషిచేయాలని డీఈవో కోరారు.సీనియర్ నాయకులు గోవిందు,నాగరాజు,శేఖర్,వెంకటరాముడు, శివ నాగిరెడ్డి, సురేష్ పవిత్రన్,అనుమంతు,శ్రీధర్,గోవింద్‌నాయక్,ఇస్మాయిల్,సురేష్, సుదీర్, యాల్ల నాగరాజు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

వేదావతి సాగునీటి ప్రాజెక్టు 8టీఎంసీల నీటి సామర్థ్యాన్ని పెంచాలి

విశాలాంధ్ర - హొళగుంద : హాలహర్వి మండలం గుల్యం వద్ద నిర్మించే వేదవతి సాగునీటి ప్రాజెక్టును ఎనిమిది టిఎంసిల సామర్థ్యానికి పెంచి నిర్మించాలని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ డిమాండ్ చేశారు. హొళగుంద వెంకటేశ్వర టూరింగ్ టాకీస్ ఆవరణంలో మండల

స్థాయి టిడిపి కార్యకర్తల సమావేశం జరిగింది కార్యకర్తల సమావే శానికి మండల కన్వీనర్ వీరన్న గౌడ్ అధ్యక్షత వహించారు. కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ చంద్రబాబు హయంలో తామే వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు తీసు కున్నామని 8 టీఎంసీల సామర్థ్యం ఉన్న సాగునీటి ప్రాజెక్టు నిర్మించాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు టీఎంసీలకు తగ్గించడం రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం హయంలో నిత్యవసర సరుకులు ఆకాశానంటాయని డీజిల్ పెట్రోల్ ఉప్పు సబ్బులు, పప్పు ధరలు కూడా పెరగడం వల్ల సామాన్య ప్రజలు అల్లాడి పోతున్నారని విమర్శించారు .భూములను లాక్కోవ దానికి ప్రయత్నిస్తున్నారు తప్ప ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఉన్నారని మంత్రి జయరామ్ ను పరోక్షంగా దుయ్యబడ్డారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడానికి కష్టపడాలని పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలు వర్గ విభేదాలకు స్వస్తి పలికి అందరూ కలిసికట్టుగా ఉండాలని విజ్ఞప్తి చేశారు టీడీపీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడూ అండంగా ఉంటానని ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కోట సుజాతమ్మకు టీడీపీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు సమావేశంలో టీడీపీ నాయకులు రామలింగారెడ్డి, తిమ్మారెడ్డి,చిన్న హాటశేషగిరి,కాకిసీతయ్య, తిమ్మారెడ్డియాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రఘు ప్రసాద్‌రెడ్డి, కాళికా ప్రసాద్, ఎర్రి స్వామి, ఆదం, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, నాగరాజు, తిక్కస్వామి, సర్పంచ్ సుధాకర్, టిడిపి నాయకులుకార్యకర్తలు కోట్ల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని ఏఐఎస్ఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ మదికెర మండల ఏస్సై నాగేంద్ర

ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. చదువుతున్న విద్యార్థులకు అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ వాళ్ళకి ఎప్పుడూ అండగా ఉంటుందంటూ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి జీఎస్ శ్రీకాంత్, బుడ్డన్నా, మహేష్ చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందవరం : నందవరంలో బుధవారం స్థానిక పోలీసుస్టేషన్ లో ఏఐఎస్ఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలె ండర్ నందవరంలో ఎస్సై మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న టువంటి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి లోకం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వైపు మళ్ళించడానికి కుట్రపన్నుతున్నారని ఇందులో భాగంగానే విద్యారంగాన్ని కార్పొరేట్ వ్యక్తుల చేతు ల్లో అప్పగించడానికి నూతన జాతీయ విద్యా విధానం కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున్ , దస్తగిరి, మల్లి, రవి, సురేష్, పాల్గొన్నారు.

భార్యపై భర్త కత్తితో దాడి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని ఆదోని రోడ్డులో హీరో షోరూం ఎదురుగా ఉన్న దాబాలో భార్యపై భర్త కత్తితో దాడి చేయగా భార్య మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి జె. ఎం. తాండకు చెందిన గౌరీ బాయి, రెడ్యానాయక్ దంపతులు పత్తికొండలో దాబా పెట్టుకొని రోజువారి జీవనం గడుపుతున్నారు. కుటుంబ కలహాల కారణంగా భార్యా,భర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో, రెడ్యా నాయక్ ఆవేశంతో పక్కనే ఉన్న కత్తితో గౌరీబాయి గొంతు భాగం పై దాడి చేయగా, తీవ్రరక్తస్రావంకావడంజరిగింది. చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వా సుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేపట్టారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

సమ్మేటివ్ ప్రశ్న పత్రాలు కొరత

విశాలాంధ్ర - హొళగుంద : జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు సమ్మేటివ్ పరీక్షలు ప్రారంభమయ్యాయి .1671 మంది విద్యార్థులు సమ్మేటివ్ వన్ పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థులకు సరైన ప్రశ్నపత్రాలు అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సమ్మేటివ్ వన్ మొదటి రోజు పరీక్షలు తెలుగు కన్నడ ఉర్దూ విషయాల పరీక్షలు ప్రారంభమయ్యాయి అని హెడ్ మాస్టర్ మల్లికార్జున గౌడ తెలిపారు. ఇద్దరు చొప్పున ఒక క్వశ్చన్ పేపర్ ఉపాధ్యాయులు అందించడంతో విద్యార్థులు నానా అవస్థలు పడి పరీక్షలను రాశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు ప్రశ్న పత్రాల కొరత ఏర్పడిందని ప్రజలు వాపోయారు. హెడ్మాస్టర్ మల్లికార్జున గౌడ మాట్లాడుతూ 50 మంది విద్యార్థులకు ప్రశ్నపత్రాలకొరత ఏర్పడిందని 600 రూపాయలు ఖర్చుపెట్టి ప్రశ్నపత్రాలను జిరాక్స్‌చేసి విద్యార్థులకు పంపిణీ చేసి పరీక్షలు రాయించామని అన్నారు.

గ్రామ సభ నిర్వహించిన తెర్నేకల్ సర్పంచ్

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీ మొగతాల్ అరుణ్ కుమార్ పాల్గున్నారు, సర్పంచ్ గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి సంబంధి ంచిన బడ్జెట్ వివరాలు, 15వ ఆర్థిక సంఘం నిధులు గూర్చి, జమ అయినా అమౌంట్, ఖర్చులు వివరాలు ప్రజలకు తెలియచేయడం జరిగింది పెన్షన్లు, గృహ నిర్మాణం,నీరు, పారిశుద్ధం, విద్యుత్, వీధి దీపాలు, సీసీ రోడ్లు, గూర్చి పలు పనులు పై చర్చించారు.ఉప సర్పంచ్ సులోచనమ్మ, యం పిటీసీ నామాల శ్రీనివాసులు, సచివాలయం కనివినియర్లు, వాల్మీకి రాఘవేంద్ర, రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు రాముడు, సునీతలు, ఐసిడిస్ సిబ్బంది, ఏయన్‌యంలు ఆశ కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయుకులు నాగన్న,యేసేపు,లింగన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

8న బాలుర షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్‌లీగ్ 14వ తేదిన జనవరి 2023న విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో జరుగుతున్నవి. ఇందుకుగాను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కర్నూలు వారు జిల్లా స్థాయి 18ఏళ్ల లోపు బాలుర షూటింగ్ బాల్ జట్టు ఎంపికలను 08-01-2023 కర్నూలు పట్టణంలోని బి క్యాంపులో గల బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్టు కర్నూలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య నిర్వహణ అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆటగాళ్ల ప్రవేశం/రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా శాప్ లీగ్ యాప్ ద్వారా మాత్రమే చేయాలి.01-01-2005 తర్వాత జన్మించిన వారు అర్హులని ఆసక్తి గలవారు జనన ధ్రువీకరణ పత్రంతో నేరుగా ఉ.10.30 గంటలకు ఎంపికలలో పాల్గొనవచ్చును. మరిన్ని వివరాల కోసం జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజ్ (9000149695) ను సంప్రదించగలరు.

గ్రంథాలయ అధికారిగా రామ్‌కుమార్

విశాలాంధ్ర - పత్తికొండ : పత్తికొండ శాఖ గ్రంథాలయ అధికారిగా ఎస్. రామ్‌కుమార్‌ను నియమించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ వారు, ఉన్నత అధికారులు తనను వారంలో ఐదు రోజులు పత్తికొండ శాఖ గ్రంథాలయంలో, తుగ్గలి శాఖ గ్రంథాలయంలో ఒకరోజు పనిచేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, పాఠకులు గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో సభలు,ర్యాలీలను నిషేధిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 1 ని తక్షణమే రద్దు చేయాలనిసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథంలు డిమాండ్ చేశారు. బుధవారం కర్నూ లు జిల్లా కలెక్టర్ కార్యా లయం ముందు సీపీఐ కర్నూలు నగర సమితి ఆధ్వర్య ంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం జీవో ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగ న్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అనేకసార్లు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని తీసుకొస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాల పైన ప్రశ్నించే, ప్రతిపక్షాల పైన ప్రజల పైన ఉక్కు పాదం మోపుతూ, అనేక ఇబ్బందికరమైన సెక్షన్లను మోపి కేసులను బనాయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్వం బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన చట్టాలనే అనుసరిస్తూ రాష్ట్రంలో ఒక నియంత పాలన సాగిస్తున్నాడని వారు అన్నారు. బ్రిటిష్ కాలం నాటి పోలీస్ చట్టం 1861 లోని సెక్షన్ 30 ప్రకారం రాష్ట్రంలో మరింత పటిష్టంగా అమలుపరిచి ప్రశ్నించే వారి గొంతులను నొక్కేందుకు జగన్మోహన్ రెడ్డి సన్నద్ధమయ్యాడని వారు విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన టువంటి హక్కులను కాలరాస్తూ, భారత రాజ్యాంగ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నాడని వారు అన్నారు. ప్రజాస్వామ్యంలో సభలు, సమావే శాలు, ర్యాలీలు,ధర్నాలు చేయడం పౌరుల హక్కు అని వారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా చీకటి జీవోలను తయారు చేస్తారని, అవి ఏమాత్రం కూడా ప్రజలకు ఉపయోగకరమైనవి కావని వారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజాస్వామ్యానికి చోటు లేదని, నియంత పాలనకే ప్రాముఖ్యత ఉందని వారు అన్నారు.ఇప్పుడైనా మేల్కొని రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజల హక్కులను కాలరాసే ధోరణిని మానుకోవాలని వారు అన్నారు. లేనిపక్షంలో ప్రజలను చైతన్యపరిచి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సీపీఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం,నగర కార్యవర్గ సభ్యులు బీసన్న,సోమన్న,ఈశ్వర్,అన్వర్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, సీపీఐ నగర నాయకులు అంజి,మల్లి,కుమార్,రాము,బాబయ్య, రెహమాన్, యూర్మియ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1 ని తక్షణమే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి పట్టణ పురవీధుల గుండా చీకటి జీవో ప్రకార్డులను ప్రదర్శిస్తూ, నాలుగు స్తంభాల మండపం దగ్గర సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాసే విధంగా, ప్రశ్నించే గొంతుకలను అణచివేసేందుకు, ఏపీలో ర్యాలీలు, రోడ్డు షోలు, సభలు, సమావేశాలు జరవకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి చీకటి జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. జగన్ అధికారం చేపట్టాక ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలపై నిర్బంధ కాండ ను ప్రయోగిస్తూ, నియంత లా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రిటిష్ పాలకులు జాతీయోద్యమాన్ని అడ్డుకోవడం కోసం తీసుకువచ్చిన చట్టాన్ని స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ లో జీవో నెంబర్ 1 ని తీసుకురావడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కవులు, రచయితలు, మేధావులు ప్రశ్నిస్తే తప్పేంటని, జగన్మోహ న్ రెడ్డి ప్రభుత్వ తీరు దుర్మా ర్గపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నా రు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వా మ్యాన్ని, కాపాడుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, నాయకులు వెంకటేశ్వర్లు, మాదన్న, జోహారాపురం కాశి, గుండుభాష,నజీర్,శ్రీనివాసులు,మస్తాన్,ఉరుకుందు,రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్ర, శ్రీకృష్ణ కళాశాలల వార్షికోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక అబ్బాస్ నగర్‌లోని శ్రీకృష్ణ, రవీంద్ర జూనియర్ కళాశాలలు సంయుక్తంగా కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి. పుల్లయ్య, ఇంజనీరింగ్ కళాశాల హ్యూమానిటీస్ హెచ్ ఓ డి డాక్టర్ సునీత, రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషశ్రీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి పుల్లయ్య, రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మమతా మోహన్ లు మాట్లాడుతూ నేడు విద్యార్థులకు అనేక రకాల వసతులతో కూడిన కళాశాలలు అందుబాటులో ఉన్నాయన్నారు.గతంలో మహిళలు చదువుకోవాలి అంటే ఎక్కువగా అవకాశాలు ఉండేవి కాదని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఎవరూనిర్లక్ష్యం చేయకుండా ప్రణాళికబద్ధంగా చదవాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి, సమన్వయకర్త డి.సురేంద్ర నాథ్‌రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించి న సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్ల లోని స్థానిక బస్టాండ్ ఆవరణలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ హైమావతి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రంగముని, వైసీపీ నాయకులు మురళి నాయుడు, భాస్కర్ రెడ్డిలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాంశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు ప్రధానోపాధ్యాయులు నాగభూషణం,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కరుణాకర్‌లు ఘనంగా నివాళులర్పించారు.జడ్పీ హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణం,ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు రామాంజనేయులు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కరుణాకర్, మాజీ సర్పంచ్ రంగమునిలు మాట్లాడుతూ భారతదేశపు ఉపాధ్యాయురాలుగా కుల మతాల అతీతంగా సమాజానికి సేవలు అందించారన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మాదన్న జిల్లా సహాయ కార్యదర్శి కరుణాకర్ డప్పు కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మారేసు పెద్దకర్రన్న, మాజీ కార్యదర్శి దేవదాసులు విజయవాడలో నిర్మిస్తున్న పూలే అంబేద్కర్ భవన నిర్మాణానికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని షాపు షాపు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఈశ్వర్, బాబు నాయుడు, అక్బర్ బాషా లు, హనీఫ్, మాలిక్, రంగస్వామి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కృష్ణగిరి : ప్రజల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయంగా వైఎస్ఆర్సిపి పనిచేస్తుందని పత్తికొండ శాసనసభలు కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో నూతనంగా వచ్చిన పెన్షన్లను ఆమె లబ్ధిదారులకు అందజేశారు.

ఏర్పాటు చేసి న సమావేశంలో ఆమె మాట్లా డుతూ ప్రజల సంక్షేమ ధ్యేయంగా మనరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాల లిస్తున్నాడని ఆమె కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనేక ప్రాజెక్టులను అమలు చేస్తున్నాడు అన్నారు. మండల అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, జెడ్పిటిసి కేఈ సుభాషిని, క్రిష్ణగిరి సొసైటీ అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ మాధ వరావు, ఎంపీపీ 1బోయ సుశీల, సూపర్డెంట్ రామస్వామి, కార్యకర్తలు కృష్ణమూర్తి, నక్క నాగరాజు, అమకతాడు బాలు, జయరాంరెడ్డి, సుభాష్, తెలుగు వెంకటేష్, దస్తగిరి, రామ చంద్రుడు, తిమ్మరాజు, పంచాయతీకార్యదర్శులువెల్ఫేర్‌అసిస్టెంట్లువివిధగ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మద్దెల శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాసిటర్స్ మరియు ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ ఆక్ట్ 1999చట్టం కింద నమోదైన కేసులలో ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించటానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాది మద్దెల శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. బుధవారం ఆమేరకు కర్నూల్ జిల్లా న్యాయస్థానం నందు బాధ్యతలు స్వీకరించారు. ఈయన 2002వ సంవత్సరం కర్నూల్ జిల్లా బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా నమోదుచేసుకొని తన వృత్తిని కొనసాగిస్తున్నారు. డిపాసిటర్స్ చట్టానికి సంబంధించిన కేసులు కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయస్థానంలో విచారణ జరగనున్నాయి. ఈయన ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగనున్నారు. మద్దెల శ్రీనివాస రెడ్డి నియామకం పట్ల సీనియర్ న్యాయవాదులు శీలం శివరామ కృష్ణ ప్రసాద్, ఎం.ఎల్ శ్రీనివాస రెడ్డి, వై. శ్రీనివాసులు,పి.సువర్ణ రెడ్డి, కె. రాజమోహన్ రెడ్డి, బి.లోకేశ్వర రెడ్డి, శ్రీకొండ మనోహర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పాలురు రవిగువేర, కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ఆర్.కృష్ణ,కాటం రంగడు హర్షం వ్యక్తం చేశారు.

నిమిషం ఆలస్యమైనా ప్రవేశం లేదు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ఈ ఉద్యోగుల భర్తీ విషయంలో పరీక్ష కేంద్రమునకు అభ్యర్థులు వారి హాల్ టికెట్‌లో పొందుపరిచిన సమయం గెట్ క్లోజ్ టైం తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ప్రవేశం ఉండదని బుధవారం కర్నూలు జిల్లా జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 7వ తేదీన పరీక్షలు నిర్వహించబడుతున్నాయన్నారు. పరీక్ష కేంద్రమునకు అభ్యర్థుల వారి అసలైన గుర్తింపు కార్డు మరియు హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని నిర్ణయించిన సమయం తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ప్రవేశం ఉండదని తెలిపారు. ఉద్యోగ నియామక హైకోర్టు వారు అత్యంత కట్టుదిట్టమైన విధానం ద్వారా పారదర్శకంగా జరుపుతుందని తెలిపారు.

రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలు

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : మండలంలోని ఆరు గ్రామాల రైతులకు1222 శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ చేయడం జరిగిందని ఇంచార్జ్ తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో రీ సర్వేలో భాగంగా మండలంలోని 35 రెవిన్యూ గ్రామాలకు గాను ఆరు గ్రామాలలో రీ సర్వే చేయడం జరిగిందన్నారు.1316 మంది రైతులకు సంబంధించిన భూములను రీ సర్వే చేయగా1222 మంది రైతులకు మాత్రమే శాశ్వత భూ హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. భూ హక్కు పత్రాలలో తప్పులు జరిగి ఉంటే తహశీల్దార్ దృష్టికి తీసుకురావాలని తప్పులను ఆర్ ఓ ఆర్3(3) సరిచేసి మరల పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్‌కు అనుమతించండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : 2018 డిఎస్సీ ఉపాధ్యాయులు రెండవ

ఇంక్రిమెంట్ మంజూరుకు ప్రభుత్వం అనుమతించాలని ఎస్టీయూ ఆధ్వర్యంలో జిల్లా ఖజానాధికారి రామచంద్ర రావు కి ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్ పలువురితో కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని ధనాపురం గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షణకు జిల్లా ఖజానాధికారి రామచంద్ర రావు వచ్చినట్లు వారు తెలిపారు. 2018డిఎస్సి ఉపాధ్యాయులకు రెండవ సాలు ఇంక్రిమెంట్ మూడు నెలలు పెండింగ్లో ఉందని వెంటనే మంజూరు చేసి ఆయా ట్రెజరీలకు సంబంధించిన ఎస్టీవోలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా ఖజానాధికారి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు నాయకులు అనిల్, సుధాకర్, జయరాం,వెంకట్రామిరెడ్డి, నాగేంద్రగౌడ్ తదితరులు ఉన్నారు.

6న ఉమ్మడి జిల్లాల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కర్నూలు రూరల్ : ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్‌టియుసి సర్వసభ్య సమావేశం ఈనెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం 4గంటలకు కర్నూలు నగరము నందలి రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్ మైదానంలో జరుగునని ఐఎన్టీయూసీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బి. బతుకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సమావేశమునకు అఖిలభారత ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, పిసిసి మాజీ అధ్యక్షులు సాకే శైలజనాథ్, రాష్ట్ర ఎన్‌టియుసి నాయకులు ఆర్‌డి.చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, కె.వి.ఆర్ ప్రసాద్ కర్నూల్ నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.సుధాకర్‌బాబు, లక్ష్మీ నరసింహా యాదవ్ మరియు జాతీయ రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ఐఎన్టియుసి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశమునకు కర్నూలు నంద్యాల జిల్లాల నుండి ఐఎన్‌టీయూసీ అన్ని కార్యవర్గ సభ్యులు,కార్మికులు హాజరై సమావేశమును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సంరక్షణపై అవగాహన

విశాలాంధ్ర - కోడుమూరు : కోడుమూరు ఒకటవ సెక్టార్ పరిధిలోని అంగన్వాడి సెంటర్లలోని గర్భవతి మహిళలకు ఒకట వ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్

రాజమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు,ఆశ వర్కర్లు సామూహిక సీమం తం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక తేరుబజారు వీధి నాలుగవ సెంటర్లో 1నుంచి 8వ అంగన్వాడీ సెంటర్లలోని గర్భవ తులైన మహిళలను గుర్తించి వారికి నిర్వహించిన సీమంతం కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ భాగ్యరత్న హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. తమ యొక్క ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని సూచి ంచారు. సూపర్వైజర్ రాజమ్మ మాట్లాడుతూ గర్భవతుల వెయ్యి రోజుల ఆరోగ్య సంరక్షణపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు చీరలు, గాజులు,పసుపు-కుంకుమ అందజేసి సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగసువర్ణ, రజియా, ప్రభావతి, భ్రమరాంబ, శిరీష, అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, ఆశవర్కర్లు పద్మ,విమల,లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్ఐకు సన్మానం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : పెద్దకడబూరు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులును బుధవారం నౌలేకల్ గ్రామ సర్పంచ్ పల్లవి భర్త నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ వైసీపీ నేతలు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్, నాయకులు నాగరాజు, శరణప్ప, హనుమంతు, ఆంజనేయులు ఎస్ఐ శ్రీనివాసులకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.